

# సరిలేని సింహాసలం సొగసు

**రంధి సోమరాజు**


అట్టడుగు కుటుంబంలో పుట్టిన అందమైన సింహాచలం హైస్కూలు నుంచి యింటికొస్తోంది. చూసిన స్నేహితురాండ్రు అదే కులస్తులు చదువురాని వయసు గుంటలుసన్నగా చిన్నపాట అందుకున్నారు.ఉడికించి, ఉడికించి సింహాచలాన్నిచంపాలనుకున్నారు. పచ్చనీ పొలాల గట్టుమీద గంతులేస్తూ చెరువులోని కొంగలు తుర్రుమని ఎగిరి పోయేలా కయ్యేన అందుకున్నారు. అంతా ఒక్క కంఠంతో ఆపాట.

బడాయి సిలక
బడాయి సిలక
బంతిపూలు ముడ్సింది
బంతులాట లాడింది
బడాయి సిలక

బడాయి సిలక
తానాలు సేసింది
యేసాలు మార్చింది
బడాయి సిలక
సినేమా కెళ్ళింది

సిన్నోడ్ని గిల్లింది
బడాయి సిలక
బడాయి సిలక
కొంటేసు కొచ్చింది
కుల్లికుల్లి సచ్చింది

బడాయి సిలక
బడాయి సిలక
సింహాచలం ఉడికి పోయింది. అమ్మ దగ్గరకు పరుగెత్తింది. అమ్మా... అమ్మా... అంటూనే...
"సూడేలమ్మ... సూడే
ఈలు నా మీద... "
అంది. తల్లి తల్లడిల్లి పోయింది.
"యేటి సేసూరే....
యేటి సేసూరే...." అంది
సింహాచలం ముద్దుగా గోముగా....
"మాట లిస్రు తున్నారే....
సూటీ పోటీ
మాట లిసురుతున్నారే..."
అనడమేమిటీ ఆ తల్లి చప్పున-
"యే నంజే నిన్నంటాది
కత్తికేసి సీరుతాను
రాలకేసి గుంజుతాను"
తల్లి వుక్రోసంతో పల్లు కొరుకుతూ అంది.
"అది కాదేలమ్మ
అది కాదే....
మరేమొ.... మరేమొ...
ఛీ....
నానేమొ వోడి తోన్నో...."
బాధ. బాధ. చెప్పరాని చెప్పలేని బాధ....
తల్లి మనసూ కళ్ళూ ఎరుపెక్కి పోయాయి.
"అమ్మ ముండలో
అమ్మ ముండలో
ఎంతకేన వున్నారె ముండలో
ఆల నోరుల్ల నోరెట్ట నేం ముండలో
వుత్తిత్తినే కల్లల్లో
కార వోసీసుకుంటారె ముండలో...
పక్కో లికింత సద్వొత్తె
సొవుల్లో సీసమోసేసు కుంటారే ముండలో
య్యింత ముద్ద నోట మింగితే
గెద్దల్లా సూత్తారె ముండలో...
మూరెడు సీర కడ్తె
సూడ్నేరు ముండలో...
ఆపడ్తె సాలు
రక్కు కుంటారె ముండలో...
కంటికీ సెనమాపడక పోతే
యింకేటుందే తల్లి
వోడినో తగులు కెల్లి పోనాదంటారె"
"నువ్వు డాకటేరు వ య్యాక
ఆల్ని సూదుల్తొ పొడ్సీయె
నువ్వు కలకటేరు వయ్యాక
ఆల్ని అరికాల రాసీయె...
నువ్వు జడిజీగోరు వయ్యాక
కసిదీర ఆలకురి సిచ్చ లేసీయె..."
అంది. ఆ మాటలతో సింహాచలం స్పృహలోకి వచ్చింది...
"తప్పేలమ్మ... తప్పే...
ఆ మాట తప్పే....
నాను డాకటేరూ నైతె
ఆల తెగుళ్ళ నయం సేత్తానె...
కలకటేరూ నైతె
ఆల కట్టమూ తీరి నాకే పన్నులంటానె
జడిజీ గోరు నైతె
ఆలు తప్పులూ సేత్తేనె సిచ్చ లేత్తానె..."
అంటూన్న సింహాచలాన్నీ చూసి ముసల్ది మహదానంద పడిపోయింది.
"వోలమ్మ వోలమ్మ...
కడుపు నిండా కూడు తిన్నట్టున్నాదె నీ మాట
వోలమ్మ వోలమ్మ
నెట్టులన్నీ వుతెట్టి న ట్టు న్నాదె నీ మాట
వోలమ్మ వోలమ్మ
యేరులన్నీ యీ కుండల్లో
నీలోసి యెల్లి నట్టున్నాదె నీ మాట
వోలమ్మ వోలమ్మ
ఎన్నెలంతా సెందురూడు
యీ గడప ముందే వొగ్గేసిన ట్టు న్నాదె నీ మాట
యీ రాటుగాయి నంజల్తొ
తిరగ మాకే తల్లి
ఆలతో వూసు లాడ మాకే తల్లి
ఆ లేవు
అస్సలు కల్లెత్తి సూడమాకే తల్లి..."
అని కూతుర్ని ఓదార్చ బోయింది.
"అది కాదేలమ్మ... అది కాదే....
తప్పు సేసానమ్మ తప్పు సేసాను
ఈ వూసు నీకు సొప్పడమే తప్పు
వుడికి పోతా వుంటె
వురు లేత్తా రీ సేయితులు
జడ్సి పోతా వుంటె
మడ్సినే వూడ్సేత్తారు.
సూడమ్మ... సూడమ్మ...
దయిరింగ ఆలెదుట పడ్తాను
ఆలందర్ని దేవతలు సేత్తాన
సూడమ్మ... సూడమ్మ..."
అంటూ సింహాచలం స్నేహితులు దగ్గరకు వెళ్ళింది. మనసు నిలకడా, గుండె నిబ్బరం ఆయుధాలుగా...




సిన్ని సీూ సెలం
సెట్టంతయినాది
సిన్ని సీూసెలం
కొండంతయినాది
గుండెల్లొ కుల్లే దిగులంత యిసిరేసి నాది
కల్లల్లొ యెర్రజీర
ఎన్నెలగ తిప్పుకున్నాది
ఆల కాల కాడ కెల్లినాది
కాల కాడ కూకుడున్నాది
అటు మూతి ఇటు మూతి
యియ్యేవు తిప్పీ దాక
అటు కన్ను ఇటు కన్ను
యియ్యేవు సూసీ దాక
అటేడె సూత్తు సుతారవు నవ్వు నవ్వినాది
ఆ పొగరు యీ పొగరు
మా బాగ తగ్గీ దాక
మా తల్లి వొరుగై నిల్సి పోనాది
సింహాచలం మెల్లగా అతి సున్నితంగా వాళ్ళని కౌగిలించు కుంటూన్నట్టు -
"మీ యమ్మ మా యమ్మ
అప్ప సెల్లె ళ్ళై
మా అయ్య మీ అయ్య
అన్న దమ్ము ల్లై
అన్నకీ సెల్లికీ యిరోద మేటె
అప్పకీ తమ్ముడికీ తగూ వేటె
పిసరంత యెదిగితే
పిసరంత దూరాలు
సూసినోలకీ మా సెడ్డ నవ్వుతాలు
సింతాకంత సద్వు రా నేదు నాకు
సెట్టెక్కి పోనా నని సంబడం నేదు
బొక్కు లా మీద మనసడి ఆటల్ని
మర్సాను
ఆటల్ని మరిత్తె అప్పల్ని మరుత్తాన
వుత్తకాల కరిటుకా పోయి అన్నమే
మర్సాను
అన్నమే మరిత్తె
అమ్మనే మరుత్తాన?"
వెంటనే గొల్లున గోల. పక పకలూ వీక వికలూ అంతా కలిసీ వొక్క సారిగా -గొల్లు మన్నారు.
"వొరె వొరె నంజో
మా వొడువు నంజో
సబ్బ రగ దీసి
నురగ నా జారి పోకె
సపోటాల సూపిచ్చి
సేత పిక్క లెట్టీకె
యిన్నాలు కల్లకే ఆపడ్నేదు
యియ్యాల కాలకాడ సచ్చినావు
వున్న మాటంటె
వులికులికి పడ్డావు
వుసిరి కాయా వూసు లాడి
వూరించేకె
వుట్టి మీది వుల్లి పాయ
వొడిదో సొవ్వు....?
కల్లల్లొ నీ లెట్టీత్తు

కల్లు గప్పేడు
యేడువూ మొగ మెట్టేసి
జాలి దోసేకు..."

అన్నారు. ఆయాస పడ్డారు. సింహాచలం వూరుకోలేదు. చాల చమత్కారంగ -ధైర్యాన్ని తోడుకుంటూ

"సీ.. పోండె... ముండల్లార
అన్నీ బండ మాటలే
పద్దాక మీకు
అదేటో... అదేటో...
యేడ్సేటి సిలకంటె
మా అప్పల కింత యిట్ట మేటో
యీ కొవ్వుల్లో యింతింత వూ లేటో
యెప్పుడేన యెప్పుడేన
సెట్టు మీదా కూకోని
సిలక యేడ్సింద
యెప్పుడేన య్యెప్పుడేన
సిగురాకు బుక్కేసి
కోకిలా తల్లి కునుకు తీసింద
సొప్పండి... సొప్పండి...
సిలక యేడుపులూ సొప్పండి
సొప్పండి సొప్పండి
కోకిలా తల్లి కునుకులూ సొప్పండి"

అంది సింహాచలం. ఒహో.... ఏమిటా చూపు....! స్నేహితులు కళ కళ పడి పోయారు. వారిలో ఒకర్తి

"అమ్మ సిలకో... అమ్మ సిలకో...
కోకిలై పోనాది సిలకో...
కూత లెడ్తోంది సిలకో...
కూతలింటూ కూకుంటె కూడ్నేదల సిలకో"

అనకుండా వుండలేక పోయిందీ. వెంటనే మిగిలిన వాళ్ళు -

"నువ్వుండవే.... నువ్వుండవే....
అప్పుడూ యిప్పుడూ
నువ్వెప్పుడూ యేడుపే...
సీూ సెలాన్ని సూత్తా వుంటె
ఎత్తుకో బుద్ధీ మత్తు లా వాత్తోంది
కల్లల్లో దాన్ని వుంచేసు కోమని
గుండె కండరాల్లో య్యేదో
ఆరాట పడుతోంది..."

అన్నారు. అనుకుంటూ వున్నారు. అదే సమయంలో సింహాచలం ఊపిరి తీసుకొని-

"దాసు కో వద్దే సిట్టి బొమ్మలూ
దాసు కో వద్దు
నన్ను దోసుకూ పోండె...
దోసుకూ పోండి
య్యెంత దోసుకున్నా...
మిగిలి పోయే ఎన్నెల్ని నాను
య్యెన్ని తానాలు సేసీూ
తరగని కిరణాలు నాను
దోసుకూ పోండె దోసుకూ పోండి...
మచ్చ లేని.పిల్లనె
అచ్చమైన చెల్లినె...."

అక్కడ ఉన్న వారి తనువెల్ల పులకించి పోయింది.

"అమ్మో... అమ్మో...



ఇటీవల ఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో 'సమతా జ్యోతి' నృత్య ప్రదర్శన ఇచ్చి భారత రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకటరామన్ ప్రశంసలందుకున్న కుమారి రజత గోరా

మాటల్ని నే ర్పి సింది ముండో...
ముద్దు లెట్టేసి సంపిండె ముండో...
గెద్దల్లా య్యెగరేసి కెల్లండె ముండో...
కోడి మాంసంనా నమిలి మింగేండె ముండో..."

ఉత్రూతలూగి పోయారు అంతా...

"నవ్వుల్లు... నవ్వుల్లు
వూరంత నవ్వుల్లు
నవ్వుల్లు నవ్వుల్లు
కొండంత నవ్వుల్లు
దిక్కులన్ని మొక్కలై
ఎదిగి సూసిన నవ్వుల్లు నవ్వుల్లు...
సంద్రాన చెందు రూడు
ఎన్నెలంతా వొగ్గేసి
కెరటాల గుండెల్లో
వుటికి వుటికి నవ్వేన
నవ్వుల్లు నవ్వుల్లు...."

"సీూ సెలాన్ని జుట్టు పీకేబోయి
ముద్దు లెట్టేసి నారు
నన్ను పెల్లాడె నన్ను పెల్లాడె అన్నారు
నల్ల రాతి బొమ్మ
నీ వొంటి నిగ నిగలూ సూసి
నీ వొంటి సత్తువా సూసి
మీూ లొగ్గేసీూగె మీూలు
ఆ నేరడేసి కల్లల్లో యేటుంది సిత్రాంగి
.సూసిోడీ వొల్లు యెర్రెత్తి సత్తాది
నీ నవ్వుల్ని సూత్తె
సచ్చేది కూడ సవ్వునా లెగ్సి
తాన మాడుద్ది
ఆ గుండ్రని రొమ్ముల్లు
మా కిచ్చేయె..
మా మొగుళ్ళు యెంచక్క
కావురాలు సేత్తారు...!"

అన్నారు అన్నారు
పెల్లి కానీ గుంట లన్నారు అన్నారు
పచ్చ పచ్చనీ నేలల్లో
పచ్చే పచ్చేగ తిరిగేత్తు న్న ట్ట న్నారు అన్నారు
సల్లనీ గాలిలో
సెంగు సెంగూన
గెంతు లేసేత్తున్న ట్ట న్నారు అన్నారు
అన్ని ఇన్ని ఇన్ని అన్నీ
వూల వొసన లిర జల్లేత్తున్న
ట్ట న్నారు అన్నారు
వొసనలకే వొసనైన ట్ట న్నారు అన్నారు!

అంతే... అంతే... సింహాచలం వెన్నెలగా మారి పోయింది.